www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 3 మార్చి 2024

5

వైఎస్ఆర్



ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 2 లాంగ్వేజ్ తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ పరీక్షలు నిర్వహించారు. జనరల్ విద్యార్థులు 13,281 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 12,682 మంది హాజరయ్యారు, 599 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1,060 మంది హాజరు కావాల్సి ఉండగా 1001 మంది హాజరయ్యారు, 59 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 14,341 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 13,683 మంది హాజరయ్యారు, 658 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐఒ వెంకటసుబ్బయ్య పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

నిర్దేశిత లక్ష్యం మేరకు అభివృద్ధి పనులు : కలెక్టర్



ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్నకలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - కడప

త్వరలో ఎన్నికల షెడ్యూలు రానున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని రకాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల సన్నద్ధతతో పాటు ప్రభుత్వ లక్ష్యం మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ అండ్ అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్, పీఅండ్ఆర్డీ, ఎన్ఆర్ఈజిఎ - కరువు మండలాల్లో వేజ్ జనరేషన్, తాగునీరు, పరిశ్రమల శాఖ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమావేశానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్‌తో పాటు, జెసి గణేష్ కుమార్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రయారిటీ సెక్టార్ల వారీగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి వివరించారు. రానున్న ఎన్నికలను జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశామన్నారు. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం మేరకు జిల్లాలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సార్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది నుంచి రోజువారీ ప్రగతిని నమోదు చేస్తున్నామన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల శాఖ, ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా ఈనెల 1 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఇల సర్వేకి సంబంధించి 'ఫార్మలైజేషన్ ఆఫ్ ఎంఎస్ఎంఇ - ఎంఎస్ఎంఈ సర్వే అండ్ సపోర్ట్' అనే ప్రచార పోస్టర్లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, డ్వామా పీడీ యదుభూషన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ వీరన్న డిఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు, ఎపిఐఐసి జెడ్ ఎం శ్రీనివాస మూర్తి, పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు : డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - కడప అర్బన్

వేసవి సందర్భంగా నగరంలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్‌బాషా నగర మేయర్ కె.సురేష్ బాబు ఆదేశించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వేసవి నీటి ఎద్దడి పై సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ నగరంలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన చోట నీటి ట్యాంకర్లతో నీటి సరఫరాను చేయాలన్నారు. నీటి సరఫరాను ఒక మానిటరింగ్ అధికారిని నియమించి తరచూ పర్యవేక్షించాలన్నారు. కొత్త బోర్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి సరఫరా కు ఆయా వీధులలో ముందస్తుగా టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. సిబ్బంది తక్కువ ఉన్న చోట పాత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కడప ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రస్తుతం వేసవి, రంజాన్ పండుగ, ఎన్నికల సందర్భంగా ఎక్కడ నీటి కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత వర్షం కురవడం తక్కువైనది నగరంలో ఉన్న అన్ని నీటి వనరులను ఆధీనంలోకి తీసుకొని నీటి సమస్య లేకుండా నీటి సరఫరాను చేయాలని అన్నారు. అవసరమైన చోట నీటి ట్యాంకర్లతో నీటిని రవాణా చేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సరఫరాకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేశామని అన్నారు. ఉపముఖ్యమంత్రి, నగర మేయం సూచనలను సలహాలను తూచా తప్పక పాటిస్తామని చెప్పారు. నగరంలోని అన్ని నీటి వనరులను వాడుకుంటామని చెప్పారు. సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



పట్టాలను అందజేస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

పేదవాడి సొంతింటి కల నెరవేరింది

రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటికలను నిజం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే చెల్లుతుందని ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజద్ బాష అన్నారు. శనివారం నగరంలోని ఎం.ఎస్ రోడ్డులోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా మేయర్ సురేష్ బాబుతో కలిసి 11,433 ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం హయంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు.

నిరాధార ఆరోపణలపై పరువు నష్టం దావా

- డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి మెడికల్ క్యాంపు పేరుతో తనపై అర్ధరహితం లేని ఆరోపణలు చేయడం తగదని డాక్టర్ దేవిరెడ్డి చైతన్యరెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక శంకర్ హాస్పిటల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు నెలల కిందట కడప సెంట్రల్ జైలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపునకు పలువురు వైద్యులతో కలిసి వెళ్లానన్నారు. అప్పట్లో అప్రూవర్ దస్తగిరి రాజీకి రమ్మని ఒత్తిడి తెచ్చారని చేసిన ఆరోపణలు నిరాధారమైనవని తెలిపారు. సహచర వైద్యులను, పటిష్టమైన సెక్యూరిటీ సిబ్బంది కన్నుగప్పి దస్తగిరి దగ్గరకి వెళ్లడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. వెళ్లి ఉంటే సిసిటివి ఫుటేజ్‌లో వెళ్లిన దృశ్యాలు ఉంటాయని, అప్పుడు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోతామని చెప్పారు. మా నాన్న బెయిల్ పిటిషన్ పెట్టుకున్న నేపథ్యంలో వచ్చి అబద్దాలతో కూడిన కథలు అల్లారని విమర్శించారు. నర్రెడ్డి సునీత సైతం కడప సెంట్రల్ జైలు అధికారులను, వైద్య శిబిరానికి వెళ్లిన వైద్యులను కలిసి విచారణ చేయకుండానే కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం విడ్డూరమన్నారు. చేయని నేరానికి మానాన్న జైలు శిక్ష అనుభవించడం దారుణమన్నారు. హత్య కేసుకు రెండేళ్ల ముందు నుంచి మాజీ మంత్రి వివేకాతో ఆయన భార్య, కుమార్తెలతో మాటలు లేవని తెలిపారు. వివేకా కుమార్తె సునీత, శివప్రకాష్‌రెడ్డిని సైతం అనుమానించాల్సి వస్తోందని తెలిపారు. తనపై చేసిన నిరాధారమైన ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు. జైలు అధికారులు విచారణ చేపట్టాలని కోరుతూ లేఖ రాశానన్నారు.

అధికారంలోకి రాగానే కనీస మద్దతు ధర

కడప : దేశంలోని రైతుల కోసం పంటకు కనీసం మద్దతు ధర (ఎంఎస్‌పి) ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్ అన్నారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతులకు పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇచ్చేందుకు చట్టపరమైన హామీ కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు. దేశంలో ఇప్పటివరకు 60 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. రైతులు స్వామినాథన్ కమిటీ రిపోర్టును అమలు చేయాలని ఢిల్లీలో 365 రోజులు ఆందోళన నిర్వహించినా బిజెపి ప్రభుత్వం ఉత్తుత్తి హామీలు ఇచ్చి ఆ తరువాత కార్యాచరణ రూపు దాల్చలేదు అని చెప్పారు. మళ్లీ దేశవ్యాప్తంగా రైతాంగం ఫిబ్రవరి 21న నుండి ఢిల్లీలో తిరిగి ఆందోళనలు ప్రారంభించారని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం పంటకు కనీస మద్దతు ధర అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని, స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేస్తామని ప్రకటించింది అని చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్ సునీతకు అండగా ఉండాలి

- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్

ప్రజాశక్తి - కడప అర్బన్

మాజీ ఎంపీ, మాజీ మంత్రి వైఎస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో న్యాయం జరగాలంటే ప్రజలు సునీతకు అండగా ఉండాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ కోరారు. శనివారం పాత బస్టాండ్‌లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చిన్నాన్న హత్య జరిగి 5 సంవత్సరాలు అవుతుందని పేర్కొన్నారు. ఇంతవరకు ఆ కుటుంబానికి న్యాయం జరగక పోవటం ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వానికి ఎంత మాయని మచ్చ అని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ ఆధ్వర్యంలో వివేకాకుమార్తె సునీతకు 175 నియోజకవర్గంలో మద్దతుగా న్యాయం జరగాలని పోరాటం చేస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హత్యా రాజకీయాలపైన నిరంతర పోరాటం ఉంటుందన్నారు. వివేకా కేసులోని దోషులను శిక్షించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రధాని, ముఖ్యమంత్రి, కేంద్ర హోమ్ శాఖ మంత్రి విఫలమయ్యారాని, వారు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సునీత ఫ్యామిలీకి సిట్ ద్వారా జగన్ ప్రభుత్వం న్యాయం చేయలేదని, మోడీ ప్రభుత్వం సిబిఐ ద్వారా న్యాయం చేయలేదని పేర్కొన్నారు. తిరిగి సిబిఐ మీదే కేసులు పెట్టిచ్చే స్థాయికి కేంద్ర ప్రభుత్వం దిగజారిందని తెలిపారు. సిబిఐ అంటే ప్రజల్లో చులకన భావన ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వాన్ని ప్రజలు శాశ్వతంగా ఇంటికి పంపాలని ప్రజలకు కోరారు. సమావేశంలో చెన్నూర్ సిటీ అధ్యక్షులు చలపతి, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదిండ్ల దస్తగిరి పాల్గొన్నారు.

టిటిడి బోర్డు సభ్యుడి వ్యాఖ్యలు అభ్యంతరకరం

ప్రజాశక్తి - కడప అర్బన్

టిటిడి బోర్డు సభ్యులు మాసీమ బాబు డిప్యూటీ సిఎం అంజాద్‌బాష, వారి సోదరుడు అహ్మద్ బాషా ఇటీవల మహిళలపై చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి మహిళా నగర అధ్యక్షులు సునీత, ఉపాధ్యక్షురాలు ప్రణవతి చెప్పారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న జరిగిన సంఘటనను సమాజం కేవలం మహిళలపై జరిగిన అహంకారపూరిత చర్యగా మాత్రమే చేస్తుందని చెప్పారు. ఇద్దరు అన్నదమ్ములకు మహిళలపట్ల ఏమాత్రం గౌరవం ఉందో అందరికి అర్థం అయ్యిందని పేర్కొన్నారు. మాసీమ బాబు అత్యున్నత బాధ్యతలు నిర్వర్తిస్తూ ఈ విధంగా మాట్లాడడం దురదృష్టకరమని తెలిపారు. సమావేశంలో మహిళ నాయకురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

కాశినాయన : మండల కేంద్రమైన నరసాపురంలోని ఎపి మోడల్ పాఠశాలలో ఆరో తరగతిలో చేరేందుకు ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఒసి, బిసి వారు రూ. 150, ఎస్‌సి, ఎస్‌టి వారు రూ. 75 రుసుం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరందరికీ ఏప్రిల్ 21న రాత పరీక్ష ఉంటుందని, అందులో ప్రతిభ పొందిన వారికి మాత్రమే సీటు లభిస్తుందన్నారు.

నిబద్ధతతో 'పది' పరీక్షలు నిర్వహించాలి : ఆర్‌జెడి

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవ తరగతి పరీక్షలను ప్రతి ఒక్కరూ నిబద్ధతతో నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటు ఇవ్వకుండా పబ్లిక్ పరీక్షలను పూర్తిచేయాలని జిల్లా పరీక్షల పరిశీలకులు ఎం.వి.కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సర్వసభ సమావేశం హాల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారిని మర్రెడ్డి అనురాధ అధ్యక్షతన జిల్లాలో పదోతరగతి పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్ ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ సంవత్సరం కూడా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయకటనకు చోటు ఇవ్వకుండా చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు నిబద్ధత పనిచేస్తూ ప్రశాంత వాతా వరణంలో పబ్లిక్ పరీక్షలు నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. నిబంధనలకు ఎవరైనా విరుద్ధంగా వ్యవహరించినట్లయితే వారిపై చర్యలు తప్పక ఉంటాయని హెచ్చరించారు. అనంతరం డిఇఒ మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు సమన్వయంతో పరీక్షా కేంద్రాలలో పరీక్షలను విద్యార్థులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని ఆదేశించారు. కేటాయించిన సెంటర్లలో ముందుగా పూర్తి స్థాయి వసతులు ఉన్నాయా లేదా పర్యవేక్షణ చేసుకుని లేనట్లయితే వెంటనే సరి చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉప విద్యా శాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ, డిసిఇబి సెక్రటరీ శంకరయ్య, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, డిఇఒ కార్యాలయ సూపరింటెండెంట్ బాదుల్లా, పరీక్షల విభాగం సీనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప



సదుస్సులో మాట్లాడుతున్న స్వర్ణ ప్రసాద్

ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక విద్యుత్ భవన్‌లో 'శాశ్వత లోక్ అదాలత్' ఆధ్వర్యంలో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని అని సూచించారు. ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మినెంట్ లోక్ అదాలత్ కార్యాల యంలో, లేదా 8639684279, 9963731698లలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్. రమన రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. హరి సేవ నాయక్, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ మధుకుమార్, అసిస్టెంట్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, పర్సనల్ ఆఫీసర్, స్టాఫ్, సభ్యులు పాల్గొన్నారు.

కెఎస్ఆర్ఎం అధ్యాపకుడికి పిహెచ్‌డి

కడప అర్బన్ : కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న కె.పవన్ కుమార్‌కు కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం (విజయవాడ) వారు పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ మచ్చా వేణుగోపాల రావ్ పర్యవేక్షణలో 'హై యర్ ఆర్డర్ స్పెక్ట్రల్ అనాలసిస్ బేస్డ్ అండర్ వాటర్ ఇమేజ్ రికవరీ టెక్నిక్స్' అనే అంశంపై పరిశధన చేయడంతో పిహెచ్‌డిని ప్రదానం చేశారు. ఆయన్ను మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో ఇ-క్రాప్ జాబితా

వల్లూరు : రైతు భరోసా కేంద్రాల్లో ఇ-క్రాప్ జాబితా అందుబాటులో ఉంచామని వల్లూరు మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఇ క్రాప్ ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12002 ఎకరాలలో సెనగ ,మినుము ,నువ్వులు ,వరి పంటలకు ఇ క్రాప్ నమోదు చేశామని చెప్పారు. ముసాయిదా జాబితాను 1 నుంచి 3 వరకు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తారని, పంట సాగు చేసిన రైతులందరూ పరిశీలించుకోవాలని తెలియజేశారు. జాబితాలో రైతుల అభ్యంతరల కోసం గ్రామ స్థాయిలో గ్రామసభలు కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. పంటల వారీగా పంట నమోదు చేసుకున్న రైతులు వివరాలు గ్రామస్థాయి సిబ్బంది ఈ గ్రామ సభలో చదివి వినిపించడంతోపాటు ఇందులో అభ్యంతరాలు ఏమైనా ఉంటే సంబంధిత విఎ లేదా విహెచ్ఎకు రాతపూర్వకంగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక రైతులు పాల్గొన్నారు.

పెన్షనర్ల హామీలు నెరవేర్చాలి

కడప అర్బన్ : పెన్షనర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి కోరారు. శనివారం సంఘం కార్యాలయంలో ఇసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. అప్పటి నుంచి పనిచేసినవారే ఇప్పటి పెన్షనర్స్ అని తెలిపారు. వీరి హక్కులకు భంగం కలిగించడం రాష్ట్రాబివృద్ధి నిర్మాతలను అవమానించినట్లేనని చెప్పారు. ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను ప్రస్తుత ప్రభుత్వాలు తిలోదకాలిస్తూ వీరిని మానసికంగా వేదించడం సరికాదన్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి, నాయకులు శ్రీనివాసులు, బాలసుబ్రమణ్యం, శంకరయ్య, బద్వేల్ తాలూకా సంఘ బాధ్యులు సుబ్బారెడ్డి, కోశాధికారి నాగేష్, మల్లయ్య, సుభాన్, దేవరాజు, ప్రతినిధులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

అన్నమయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ

కడప అర్బన్ : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నగరాభివద్ధిలో భాగంగా కడప నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దే ఆలోచనలో భాగంగానే అన్నమయ్య సర్కిల్‌ను అభివద్ధి చేశామని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, నగర మేయర్ కె సురేష్ బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక అన్నమయ్య సర్కిల్ వద్ద స్థానిక కార్పొరేటర్ నారాయణ రావు, నాయకుడు శివ కేశవ సంయుక్త ఆధ్వర్యంలో అన్నమయ్య 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు 'బాబు'తోనే

కడప అర్బన్ : విద్యార్థుల భవిష్యత్తు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొజ్జ తిరుమలేష్ అన్నారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పూటకోక జిఒ తీసుకువచ్చి విద్యార్థులను తికమకకు గురిచేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులు టిడిపిని ఆదరించాలని కోరారు. సమావేశంలో నగర అధ్యక్షులు అనిల్, పార్లమెంట్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ విశ్వనాథ్, జిల్లా నాయకులు లోకేష్, సమీర్, అక్షయ్ కుమార్‌రెడ్డి, నగర నాయకులు వై.రెడ్డి బాబు, అరుణ్ పాల్గొన్నారు.

'నిర్వహణ సూత్రాలు' పుస్తకం ఆవిష్కరణ

కడప అర్బన్ : వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి రచించిన 'నిర్వహణ సూత్రాలు' పుస్తకాన్ని విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ప్రిన్సిపల్‌గా పరిపాలనాపరమైన బాధ్యతల్లో విరామం లేకుండా ఉన్నప్పటికీ పుస్తకాలు రాయడం ప్రశంసనీయమన్నారు. ఇప్పటివరకు 13 పుస్తకాలను తన స్వీయ రచనలో తీసుకురావడం వల్ల బోధన, పరిశోధన పరమైన సుదీర్ఘ అనుభవాలు విద్యార్థులకు చేరుతాయని ఉపకులపతి ఆశాభావం వ్యక్తం చేశారు. మేనేజ్మెంట్ విద్యార్థుల అవసరాలకు తగ్గట్టు పుస్తకాన్ని తీసుకురావడం ప్రశంసనీయమని కుల సచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి , సైన్స్ విభాగ డీన్ ఆచార్య కష్ణారెడ్డి పేర్కొంటూ రచయిత అభినందించారు. రచయిత ఆచార్య రఘునాథరెడ్డి స్పందిస్తూ బిఎ, బికాం, బిబిఎం రెండో సెమిస్టర్ విద్యార్థుల కోసం పుస్తకాన్ని రాశామని తెలిపారు.

ప్రతి విద్యార్థీ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎమ్మెల్సీ



ప్రహరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

ప్రజాశక్తి-కాశినాయన / కలసపాడు

ప్రతి విద్యార్థీ కష్టపడి చదివి గొప్పవారు కావాలని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన నరసాపురంలోని ఎపి మోడల్ పాఠశాల ప్రహరీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు చక్కగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు జగనన్న అనేక సంక్షేమ పథకాలు పెట్టి వేల కోట్ల రూపాయలు మీ కోసం ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ బాగా చదివి ప్రయివేట్ పాఠశాల చదివే విద్యార్థులకు తగ్గకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదేళ్ల కిందట ఇక్కడ మోడల్ పాఠశాల ఏర్పాటైందన్నారు. అప్పటినుంచి ప్రహరీ లేక ఇక్కడ చదివే విద్యార్థులకు ఎంతో ఇబ్బందులు కలుగుతున్నాయని గతంలో ఇక్కడ తాను సమావేశానికి వచ్చినప్పుడు ప్రిన్సిపల్ సౌజన్య తనకు అర్జీ రూపంలో సమాచారం ఇచ్చారన్నారు. వెంటనే పై అధికారులతో మాట్లాడి మంజూరు చేయించానని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి నిర్మల మాట్లాడుతూ ఎమ్మెల్సీ ప్రహరీ మంజూరు చేయించి ప్రారంభోత్సవం చేయడం సంతోషకరమన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మాట్లాడుతూ తాము అడిగిన తక్షణమే ప్రహరీని ఏర్పాటు చేయించిన ఎమ్మెల్సీకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు నాగార్జునరెడ్డి, వైసిపి యువ నాయకుడు ఆదిత్యరెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఒ ప్రభాకర్ రెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రమణారెడ్డి, సచివాలయాల కన్వీనర్ హనుమంతురెడ్డి, స్కూల్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి నరసాపురం, ఎంపిటిసి, ఇతర వైసిపి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **మనోధైర్యమే విజయానికి పునాది : పిఒ** ఆత్మవిశ్వాసం, మనోధైర్యమే విజయానికి పునాదులు అని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కాశినాయన, కలసపాడు కస్తూర్బా పాఠశాలలను కాశి నాయన మరియు కలసపాడు కస్తూర్బా గాంధీ విద్యాలయమును సందర్శించి పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఒ మార్కారెడ్డి, సెక్టోరియల్ అధికారి దశరథరామిరెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు పిట్టిగుంట రమణారెడ్డి, ప్రిన్సిపల్ బేబీ సరోజ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ అవకాశాలు కల్పించాలి

- దూదేకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదుల్లా

ప్రజాశక్తి-కడప ప్రతినిధి



సమావేశంలో మాట్లాడుతున్న బాదుల్లా

దూదేకులకు రాజకీయ అవకాశాలను కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదుల్లా, జిల్లా అధ్యక్షులు పగిడాల పెద్దన్న పేర్కొన్నారు. శనివారం ఆయన తన కార్యాల యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం నగరంలోని అపూర్వ కల్యాణ మండపంలో ఎపి నూర్‌బాష్ దూదేకుల సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున జిల్లా స్థాయి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మేయర్ సురేష్‌బాబు, దూదేకుల సంఘం రాష్ట్ర చైర్మన్ ఒ.రసూల్, కడప నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి అహ్మద్‌బాషా, హాజరవుతున్నారని తెలిపారు. దూదేకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని నాయకుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వెనుకబడిన తరగతుల్లో అట్టడుగున ఉన్న దూదేకులకు స్థానిక, జిల్లా పరిషత్, అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ అవకాశాల కల్పనకు డిమాండ్ చేద్దామన్నారు. దీంతోపాటు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని సదు పాయాల కల్పన, సామాజిక సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట దూదేకులు తమ సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దూదేకులు రాజకీ యాలకు అతీతంగా ఒక్క తాటిపైకి వచ్చి దూదేకుల బలాన్ని సంఘటితంగా నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆత్మీయ సమావేశం అనంతరం ఎవరి రాజకీయాలు వారు చేసుకో వచ్చని, ముందుగా ఐకమత్యాన్ని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

శివరాత్రికి ప్రత్యేక బస్సులు

కడప అర్బన్ : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఈ నెల 7,8,9 తేదీల్లో ప్రత్యేక బస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి పి.గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కడప నుంచి పొలతలకు 80 బస్సులు, నిత్యపూజకోనకు 35 బస్సులు, పులివెందుల నుంచి పొలతలకు 30, భానుకోట 5, బద్వేల్ నుంచి లంకమల 25 బస్సులు, బి.మఠం 5 బస్సులు, మల్లెంకొండ 5 బస్సులు నడుపతామన్నారు. పోరుమామిళ్ల-ఎస్ఎస్ మఠం 5 బస్సులు, మైదుకూరు నుంచి లంకమళ్ల 15 బస్సులు, జ్యోతి (సావిశెట్టిపల్లె) 5 బస్సులు, పోరుమామిళ్ల-జ్యోతి 6 బస్సులు, బి.మఠం 15 బస్సులు, ప్రొద్దుటూరు నుంచి పొలతల 15బస్సులు, యర్రగుంట్ల-సంగమేశ్వర దేవాళాలు 4 బస్సులు, అల్లాడుపల్లి దేవళాలు 10 బస్సులు, కన్వతీర్థం 6 బస్సులు, జమ్మలమడుగు నుంచి ఆగస్తేశ్వర కోన 8 బస్సులు, కన్య తీర్థం 2 బస్సులు మొత్తం 276 బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 11న గంగమ్మ జాతరకు కడప నుంచి 30 బస్సులు, పులివెందుల నుంచి 30 బస్సులు నడుపుతామన్నారు.

అభద్రత

ప్రజాదృష్టి

జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు బ్రేకులు పడట్లేదు. కడప, అన్నమయ్య జిల్లాలో రోడ్డు భద్రతా వారోత్సవాల ముగియక మునుపే మదనపల్లి, రాయచోటి కేంద్రాల్లో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదాల్లో తొమ్మిది మంది మరణించడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్లకార్డుల ప్రదర్శనతో ర్యాలీలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో నిపుణుల సూచనల్ని అమలు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోంది. గత సోమవారం మదనపల్లి కేంద్రంగా ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌ను, లారీని, స్కార్పియో ఢీకొన్న ఘటనల్లో సుమారు తొమ్మిది మంది మృత్యువాత పడడం ఆందోళన కలిగిస్తోంది. మరుసటి రోజు రాయచోటి సమీపంలోని సరస్వతీపల్లి సమీపంలోని పట్టుపరిశ్రమల కేంద్రం దగ్గర లారీని బైక్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు మరణించడం ఆందోళన కలిగించింది. రోడ్డు ప్రమాదాల పరం పరకు అడ్డుకట్ట వేయలేమా అని ప్రశ్న నిరంతరం వేధిస్తూ ఉంటోంది. ఆస్పత్రికి వెళ్దామని ఇంటి నుంచి బయల్దేరిన ఓ తల్లీబిడ్డ, కుమారుడు అనంతలోకాలకు చేరుకోవడం సరస్వతీపల్లిని శోకసముద్రంలో ముంచింది. చేతికొచ్చిన బిడ్డల్ని రోడ్డు ప్రమాదాలు బలితీసు కుంటుండడం తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది. దీనికి బాధ్యులు ఎవరు? విధి విలాసమా, లేక సంబంధిత శాఖల తప్పిదమా అనేది ఆలోచన చేయాలి. రోడ్డుట్రాన్స్‌పోర్టు, ప్రజారవాణా శాఖ, పోలీస్ శాఖలు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల వాహనదారులకు అవగాహన కల్పించడంలో తరుచుగా విఫలమవుతుండడానికి గల కారణా లేమిటో అన్వేషించాల్సి ఉంది. ఎక్కడ పొరపాటు దొర్లుతోందో గుర్తించి సరిచేయాలి. రోడ్ల మలుపుల దగ్గర హెచ్చరికల బోర్డులు, మార్కింగ్, హెచ్చరిక బోర్డులు, మెర్క్యూరీ లైట్లను ఏర్పాటు చేయడంతోపాటు వాహనచోదకులకు తరుచుగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు పరీక్షల్ని నిర్వహించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఉమ్మడి జిల్లాలోని కడప-రాయచోటి ఘాట్‌రోడ్లు, రాజంపేట-రాయచోటి ఘాట్‌రోడ్లు, చిట్వేలి-రాపూర్ ఘాట్‌రోడ్లలోని మలుపుల దగ్గర వేగనియంత్రణ యాంత్రికల్ని ఏర్పాటు చేయడం, లోయల వైపున కాంక్రీట్ వాల్స్ ఏర్పాటు చేయడం, రోడ్లను విస్తరించడం వంటి పద్ధతులను పాటించాలి. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోనిపక్షంలో మానవ తప్పిదాల కారణంగా భావియువత తిరిగిరాని లోకాలకు వెళ్లడం బాధిత కుటుంబాల్లో అంతులేనిక్షోభను నింపినట్లు అవుతుందని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోడ్డు భద్రతా వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్లాలి. అప్పటి రోడ్డు ప్రమాదాల నివారణ బ్రహ్మపదార్థంగా గోచరిస్తే రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకున్న సింగపూర్, మలేషియా, దుబాయ్ వంటి దేశాల్లోని పద్ధతుల్ని పరిశీలించాలి. ఇక్కడి దేశీయ పరిస్థితులను బట్టి అమలు చేయడానికి ప్రయత్నించాలి. ఏదేమైనా రోడ్డు ప్రమాదాల నివారణకు ఎటువంటి పద్ధతులను అనుసరిస్తే తగ్గుముఖం పడతాయోననే ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సంక్షేమ పాలనకే ఓటేయండి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల



మహిళ చెబుతున్న విషయాన్ని వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను వైసిపి ప్రభు త్వం అందించిందని, మళ్లీ సంక్షేమ పాలనకే ఓటేయాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని కలమల్ల, ఆర్‌టిపిపి కాలనీలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ప్రతి ఇంటికెళ్లారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి బాలయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగనాథ స్వామి సన్నిధిలో న్యాయమూర్తులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందులలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి దేవస్థానంలో కడప సీనియర్ సివిల్ జడ్జి కవిత, జమ్మలమడుగు, పులివెందుల జూనియర్ సివిల్‌జడ్జి భార్గవి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ చింత కుంట సుధీకర్‌రెడ్డి, ఆలయ ఇఒ రమణ ప్రత్యేక పూజలు చేయించారు. పాలక మండలి సభ్యులు పి.మాధవాచారి, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న న్యాయమూర్తులు

ఘనంగా గుర్రప్ప పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ముద్దనూరు

పట్టణానికి చెందిన నాయీ బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు, శ్రీ గురుసాయి ట్రాన్స్‌పోర్టు అధినేత గుర్రప్ప పుట్టినరోజు వేడుకలను ఎర్రగుంట్ల మార్కెట్ యార్డు చైర్ పర్సన్ ఉమాదేవి ఘనంగా నిర్వహించారు. తాడిపత్రి రహదారి లోని శ్రీగురుసాయి లారీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు మధ్య గుర్రప్ప కేక్ కట్ చేశారు. అనంతరం పలువురు నాయకులు, ప్రముఖులు, వైసిపి కార్యకర్తలు ఓబులేసు యాదవ్, షరీఫ్, రమేష్, మునికుమార్, ప్రదీప్, మహేష్ శుభాకాంక్షలు తెలిపారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ సూచించారు. స్థానిక పిహెచ్‌సీలో శనివారం ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ మొదలు అయిదేళ్ల పిల్లల వరకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజం కోసం చుక్కలను నూరు శాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ మహాదేవ్ యాదవ్, ఆశ నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్స్ బాబురెడ్డి, సరస్వతి, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్బన్ వైద్యాధికారి డాక్టర్ నజీర్‌బాషా కోరారు. ఆదివారం నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమ సందర్భంగా శనివారం ఎస్‌వివి బాలుర పాఠశాల నుండి గాంధీ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం రాధాదేవి, రాజేశ్వరి, ఆశ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుమేష్‌ను కాల్చిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం సిలైడారా గ్రామం రాంపూర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు సందర్భంగా దళిత విద్యార్థి సుమేష్‌ను పోలీసులు కాల్చి, సాక్షాలను తారుమారు చేస్తున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలన్నారు. దళితులకు రక్షణ కల్పించి బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవలని కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఉప తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సుమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప చైర్మన్ పుల్లూరు మహేష్, పుల్లూరు నారాయణ, రమణ, మరియన్న, జయరాం మాదిగ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి

- ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీధర్

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీధర్ ఆదేశించారు. మండల కేంద్రమైన సింహాద్రిపురం ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం తాగునీటి సమస్యపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా లోకల్ బోర్లలో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉందన్నారు. కావున ప్రతిరోజు క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్యపై పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎక్కడ కూడా నీటితో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పద్మనాభరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం : విష్ణు

ప్రజాశక్తి - మైదుకూరు

త్వరలో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడితే అభివృద్ధి, రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధ్యమవుతుందని మైదుకూరు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్నపాటి విష్ణు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ అభయహస్తం రూ.5వేలతో రాష్ట్రంలో పేదరికం పూర్తిగా పోతుందన్నారు. వైఎస్ షర్మిలరెడ్డి పిసిసి పగ్గాలు చేపట్టడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరిందన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశాలు

ప్రజాశక్తి - చక్రాయపేట



మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎన్ఎస్ఎస్ యూనిట్-9 అధికారి బొజ్జా అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మారెళ్ల మడకలో శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్-9 ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహులు, ఉపాధ్యాయులు భోగేశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, దాదాపీర్, సుగుణ పాల్గొన్నారు

క్రైం కార్నర్

ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి - మైలవరం

మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో పేకాడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.3,700 స్వాధీనం చేసుకున్నట్లు తలమంచిపట్నం ఎస్ఐ హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రమాదం జరిగితేగానీ.. స్పందించరా..!

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని పలు గ్రామాలలో విద్యుత్ సమస్యలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. విద్యుత్ తీగలు కిందికి వేలాడడం, స్తంభాలు ఒరిగి ఉండడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. విద్యుత్ అధికారులు ప్రమాదాలు, సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మండలానికి విద్యుత్ శాఖ ఎఇ లేక ఏళ్లు గడుస్తున్నా ప్రజా ప్రతినిధులుగానీ, ఉన్నతా ధికారులుగానీ స్పందించడంలేదు. ఈ నేపథ్యంలో విద్యుత్ సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. శాఖాధికారులు నిర్లక్ష్యం వల్ల ప్రజలకు ప్రమాదాలు వెంటా డుతున్నాయి. స్థానిక శివ భక్తేంద్ర ఆలయం ఎదురుగా మైదుకూరు రోడ్డులోని చెక్‌పోస్ట్ వద్ద ఓ విద్యుత్ స్తంభం ఒరిగి ఉంది. ఈ స్తంభం ప్రధాన రహదారికి సమీపంలో ఉండడం వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉంటుంటారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



ఒరిగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

పేదల సంక్షేమమే టిడిపి లక్ష్యం



టిడిపిని గెలిపించాలని కోరుతున్న బిటెక్ రవి

ప్రజాశక్తి - వేంపల్లె

పేదల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాల తన మేనిఫెస్టోలో తీసుకొచ్చిందని టిడిపి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక గరుగువీధి, కుమ్మరవీధి, బాలిశెట్టి వీధిల్లో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రవి ఆయన సతీమణి లతారెడ్డి ఇంటింటికి వెళ్లి టిడిపికి మద్దతునివ్వాలని కోరారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, వీరన్నగట్టుపల్లె భాస్కర్‌రెడ్డి, రెడ్డి కిషోర్, ఫయాజ్ (యంగ్ బాయ్), ఆర్‌వి రమేష్, మహమ్మద్ ఇనాయతుల్లా, డివి సుబ్బారెడ్డి, డక్కా రమేష్, పీరా సాహెబ్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పులివెందుల జనసేన ఇన్‌ఛార్జి హరీష్, ఆది, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, అబ్దుల్, కత్తులూరు నాగ సుబ్బయ్య, ఎస్వీ రమణ, వీరభద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

'పుట్టా'ను కలిసిన మాజీ ఎంపిపి గురివిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి ముఖ్య అనుచరుడు, చాపాడు మాజీ ఎంపిపి డి.గురివిరెడ్డి శనివారం మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను కలిశారు. కొన్ని రోజులుగా గురివిరెడ్డి టిడిపిలో చేరుతున్నట్లు ప్రజల్లో చర్చ ఉంది. ప్రస్తుతం పుట్టాను కలవడంతో చేరిక లాంఛనమే అయినట్లు తెలుస్తోంది. గురివిరెడ్డి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరుంది. ఎంపిపిగా, నాయకుడిగా చాపాడు మండల పరిధిలో తనకంటు గురివిరెడ్డికి ప్రత్యేకస్థానం ఉంది. గత ఎన్నికల్లో డిఎల్ రవీంద్రారెడ్డితోపాటు గురివిరెడ్డి వైసిపికి మద్దతు తెలిపారు. ఎన్నికల అనంతరం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం పుట్టాకు తన మద్దతు ప్రకటించడంతో త్వరలో టిడిపిలో చేరుతున్నట్లు తెలుస్తోంది. పుట్టాను కలిసిన వారిలో మైదుకూరు మండలం శెట్టివారిపల్లెకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి, చాపాడు టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు రవి శంకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నారపురెడ్డి, కుళాయిరెడ్డి ఉన్నారు.



పుట్టాను కలిసిన మాజీ ఎంపిపి గురివిరెడ్డి, నాయకులు

సేవా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



గుడి ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

జాతీయ సేవా సమితి కార్యక్రమాల్లో భాగంగా శనివారం జెఎన్‌టియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలను చేపట్టిరు. స్వచ్ఛత శిబిరం కార్యక్రమంలో భాగంగా రాగిమానిపల్లె, గంగమ్మ చింతలలో నిర్వహించారు. ఆకులను తొలగించి గుడి ఆవరణను శుభ్రపరిచారు. ఎండాకాలం సమీపిస్తుండంతో చెట్ల సంరక్షణలో భాగంగా చిన్న మొక్కలకు నీరు నిలిచేందుకు పాదులు చేశారు. జాతీయ సేవా శిబిరంలో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారికి సేవా భావం అలవడడంతోపాటు అక్కడి అనుభవం వివిధ సందర్భాల్లో వారి జీవితంలో ఎంతో సహాయపడుతుందని ఎన్ఎస్-ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మ పేర్కొన్నారు. ఉత్తమ పౌరులుగా తమని తాము తీర్చిదిద్దుకొని, తమ చుట్టూ ఉన్న వారి ప్రగతి కోసం, పర్యావరణ పరిరక్షణకు పాటుపడగలరని తెలిపారు. తద్వారా సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సూర్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ లోకేశ్వర్‌రెడ్డి, డాక్టర్ హుస్సేన్‌బాషా, 40 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థపై ఆడిపోసుకుంటున్న విపక్షాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి పేదరిక నిరూలనకు తమవంతుగా కృషి చేస్తున్న వాలంటరీ వ్యవస్థను విపక్షాలు ఆడిపోసుకుంటున్నాయని, ఈ వ్యవస్థను వారికి భయం పుట్టిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి అన్నారు. వాలంటీర్లను జైల్లో వేయిస్తా, అంకుశం సినిమాలో నటుడు రామిరెడ్డిని కొట్టినట్లు కొట్టిస్తా అని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌రెడ్డి అన్న మాటలకు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన స్పందించారు. వాలంటరీ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడడం తగదన్నారు. వారు చేసే సేవా దృక్పథాన్ని గుర్తించాలన్నారు. బాలకలను ఉద్దేశించి తాటతీస్తా అని మాట్లాడడం సమంజసం కాదన్నారు. ప్రవీణ్ ఇంటిసభ్యులకు ప్రవీణ్ ఇంట్లో పనిచేసే పేదలకు కూడా వాలంటీర్లు సేవలందించారన్న విషయం గుర్తించాలన్నారు. గతంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఈ వ్యవస్థపై అసభ్యంగా మాట్లాడారని తెలిపారు. వాలంటీర్ల పట్ల మాట్లాడిన మాటలను ప్రవీణ్ వెనక్కు తీసుకొని వారికి క్షమాపణ చెప్పాలని సలహా ఇచ్చారు.

ప్రవీణ్‌పై చర్యలు తీసుకోవాలి : తమను కించపరిచేలా మాట్లాడిన ప్రవీణ్‌రెడ్డిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు వాలంటీర్లు కోరారు. ఆ మేరకు శుక్రవారం రాత్రి ప్రవీణ్ వాఖ్యలకు నిరసనగా గాంధీ పార్కులో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వన్‌టౌన్ సిఐకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పలువురు మాట్లాడుతూ పేదప్రజలకు సేవలందించే తమ పట్ల జుగుప్సాకరంగా ప్రవీణ్ మాట్లాడడం తగదన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న వాలంటీర్లు



దారిలో ఉన్న చెత్తను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

వేంపల్లె : ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యంపై పంచాయతీ పారిశుధ్య కార్మికులు ప్రత్యేకదృష్టి పెట్టాలని ఎంపిడిఒ సంపతి దివిజా ఆదేశించారు. స్థానిక చింతలమడుగుపల్లె సమీపంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని శనివారం ఆమె పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి పరిశీలించారు. రోడ్డుపై ఉన్న చెత్తను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పారిశుధ్యంపై దృష్టి పెట్టకపోతే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధాన రహదార్లలో ఉన్న చెత్తను ప్రతి రోజూ తొలగించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. డ్రెయినేజీ కాలువల్లో పూడికతీత చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, భారతి, రహంతుల్లాఖాన్, గ్రామ సచివాలయ కార్యదర్శులు రాఘవ, కొండయ్య, వార్డు మెంబరు నరసింహ గౌడ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీంకు సన్మానం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : స్థానిక పట్టణ సైదాగారి వీధిలో మన ప్రజా సేవాసమితి కార్యాలయంలో శనివారం మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పట్టణవాసి షేక్ సలీంను హ్యూమన్ రైట్స్ సహాయ కార్యదర్శి కరుణాకర్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ దేశ వ్యాప్తంగా విద్య, వైద్య రంగాల్లో వెనుకబడిన వారిని చైతన్యపరిచి రాజకీయంగా ఎదుగుదల కోసం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి గౌరవాధ్యక్షుడు అరబ్, ఉపాధ్యక్షులు బిటెక్ బాషా, ఎంపిజె జిల్లా అధ్యక్షులు జాకీర్, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, పట్టణ కార్యదర్శి అస్లం, సహాయ కార్యదర్శి మహేష్, అల్లా బకాష్, ఎల్ఐసి రఫీ, సత్యప్రసాద్, ఇస్మాయిల్, సత్తార్, ఎంపిఎస్ఎస్ యువత జహీర్, యూసుఫ్ పాల్గొన్నారు.

తిమ్మాయిపల్లెలో 5న బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని తిమ్మాయిపల్లిలో వెలసిన పెద్దమ్మతల్లి 14వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఈనెల 5న మంగళవారం బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు భూమిరెడ్డి మాధవ తెలిపారు. అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో మంగళవారం న్యూ క్యాటగిరి ఎడ్లకు బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.40 వేలు, 3వ బహుమతి రూ.30 వేలు, 4వ బహుమతి రూ.20వేలు, 5వ బహుమతి రూ.10వేలు, ఆరవ బహుమతి రూ.5వేలు అంద జేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్న దానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రజాగళం సభ కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి - మైదుకూరు



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరులో ఈనెల 6న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించనున్న ప్రజాగళం సభ కోసం శనివారం టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ స్థానికంగా పలు చోట్ల స్థల పరిశీలన చేశారు. ప్రజాగళం సభ మధ్యాహ్నం మైదుకూరులో నిర్వహించనున్న నేపథ్యంలో సభ జరగడానికి అనువైన స్థల ఎంపిక కోసం పలు ప్రాంతాలను పరిశీలించారు. కడప రోడ్డులోని మేధా డిఫెన్స్ అకాడమీకి చెందిన క్రీడా ప్రాం గణాన్ని ఖరారు చేశారు. రాబిన్‌హుడ్ నేతృత్వంలోని టిడిపి భద్రత సిబ్బంది కూడా సభా స్థలాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా పుట్ట సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సభను మైదు కూరు, బద్వేలు, ప్రొద్దుటూరు నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దాసరి బాబు, ధనపాల జగన్, పాశం మారుతి, ఎపి రవీంద్ర, రవిచంద్ర, కటారి కృష్ణ, రామచంద్ర నాయుడు, మేధా నరసింహులు, బిఎన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని గళ్లవాండ్లపల్లెకు చెందిన గంగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, రాజారెడ్డి, లక్కీ పాలబ్బి, లక్కి సుబ్బరాయుడు, తిరుపతయ్య, చంద్రబాబు, నాగరాజు తదితరులు శనివారం మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అన్నదాత పథకం కింద రైతులకు సంవత్సరానికి రూ.2వేలు రైతుల అకౌంటు జమ చేయనున్నట్లు తెలిపారు. తనను నమ్మిన కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. టిడిపి మండల అధ్యక్షులు ముద్దం భీమయ్య, జనసేన ఇన్‌ఛార్జి పందిటి మల్హోత్రా, రామచంద్ర నాయుడు, కొండా భాస్కర్‌రెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, నాగమోహన్, మధు, సుబ్బారెడ్డి, ఎన్.సబ్బరాయుడు, లక్ష్మీ నారాయణరెడ్డి, నారాయణ, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్తు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్ సాధ్యమని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌రెడ్డి సతీమణి మౌనిక, సోదరి హరిత తెలిపారు. రాజుపాలెం మండలం వెల్లాల గ్రామంలో శనివారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో కుమ్మరపల్లి శంకర్‌రెడ్డి, వెల్లాల సుదర్శన్‌రెడ్డి, రమేష్, రవి,నరసయ్య, శ్రీను, మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ రాజుపాలెం సర్పంచ్ సాన వెంకటసుబ్బారెడ్డి, డి.పెద్ద నరసయ్య. ఎన్.సుబ్బారెడ్డి. ఎన్.రమణారెడ్డి, మాబు హుస్సేన్, కె.కాంతు, పుల్లన్న, మోష, గోవర్ధన్, వెంకట రామిరెడ్డి, కె.శివ, సానా వెంకట సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టిడిపి ముదిరాజ్ కమిటీ నియామకం

ఎర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ ముదిరాజ్ (ముత్తరాసు) సాధికార సమితి కమిటీ కన్వీనర్‌గా ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన సుంకర నాగేశ్వరరావును నియమిస్తూ టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ముదిరాజ్ సాధికార సమితి కమిటీలో కన్వీనర్‌తోపాటు జిల్లా వ్యాప్తంగా 15 మంది సభ్యులను ఎంపిక చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు. జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన నాగేంద్ర, వెంకటరమణ, కమలాపురం నుండి వెంకట రమణయ్య, రామాంజనేయులు, మణికంఠ, పులివెందుల నుండి నాగరాజు, వెంకటసుబ్బయ్య, లోకేష్, బద్వేల్ నుండి శ్రీనివాసులు, నాగరాజు, మైదుకూరు నుండి రాంప్రసాద్ రావు, రమణయ్య, కడప నుండి భరత్ కుమార్, ప్రొద్దుటూరు నుండి ఓబులేసును కమిటీ సభ్యులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి జిల్లా కమిటీ కన్వీనర్ బాధ్యతలను అప్పగించడం సంతోషంగా ఉందని నాగేశ్వరరావు పేర్కొన్నారు. కమిటీ సభ్యులతో కలిసి ముదిరాజ్ సామాజిక వర్గానికి వైసిపి ప్రభుత్వం చేసిన అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారిలో చైతన్యం పెంపొందించి జిల్లాలో టిడిపి విజయానికి కృషి చేస్తామని ఆయన సూచించారు. అన్ని రంగాల్లో వెనుకబడిన ముదిరాజ్ సామాజిక వర్గం అభివృద్ధికి తమవంతు పాటుపడతానని ఆయన తెలిపారు.

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : తమ సమస్యల పరిష్కారానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎన్నికల్లో పోటీ చేస్తామని అమృత్ నగర్ లబ్ధిదారులు తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా శనివారానికి 37వ రోజుకు చేరింది.మౌలిక వసతులు కల్పించాలని ధర్నా నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ అధికారులు, నాయకులు ప్రజా సమస్యలను పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆందోళనలో హరి, వెంకటేశు, నరసింహారెడ్డి, శంకర్రావు, హసీనా, నరసింహ, గోవిందమ్మ, శంషాద్, షకీలా, పుష్పలత, సరస్వతి, సుబ్బమ్మ, జయమ్మ, ప్యారీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న లబ్ధిదారులు, సిపిఎం నాయకులు